నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

శనివారం 4 నవంబర్ 2023 SATURDAY, NOVEMBER 4, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12


# గుట్టలో టూరిజం పార్కు

## దాతార్‌పల్లిలో ఏర్పాటుకు వడివడిగా అడుగులు

- ఇప్పటికే 55ఎకరాల స్థలం గుర్తింపు
- డీపీఆర్ సిద్ధం చేస్తున్న అధికారులు
- అందుబాటులోకి వస్తే పర్యాటకంగా మరింత అభివృద్ధి
- గుట్టను దర్శించుకొని.. పార్కును విజిట్ చేసేలా ప్లాన్
- ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు
- అధికారంలోకి రాగానే ప్రారంభిస్తాం : ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

4లో..



యాదగిరిగుట్ట మండలం దాతార్‌పల్లిలో టూరిజం పార్కు ఏర్పాటు చేసే ప్రదేశం

యాదగిరి గుట్ట సిగలో మరో కలికితురాయి చేరనున్నది. దాతార్‌పల్లిలో ఏర్పాటుకు టూరిజం పార్కు మంజూరైంది. ఇప్పటికే 55 ఎకరాల్లో స్థలాన్ని గుర్తించారు. వినూత్నంగా ఏర్పాటు చేసేందుకు డీపీఆర్‌ను సిద్ధం చేస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందనున్నది. ఇక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాలు దొరుకనున్నాయి. ఆధ్యాత్మిక ప్రాంతం యాదగిరిగుట్టను దర్శించుకున్న తర్వాత పార్కును విజిట్ చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. బోట్స్ క్లబ్, పార్కు, విల్లాలు, మినీ శిల్పారామం తదితర నిర్మాణాలు ఇందులో ఉండనున్నాయి. మూడోసారి అధికారంలో రాగానే పనులు ప్రారంభిస్తామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి తెలిపారు.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ)*

# తొలిరోజు రెండు నామినేషన్లు

- ఎన్నికల నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్లు షురూ
- అన్ని ఏర్పాట్లు చేసిన ఆర్వోలు
- నేడు బీఆర్ఎస్ అభ్యర్థుల తరఫున నామినేషన్లు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల ఘట్టం షురూ అయ్యింది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ రాగా, శుక్రవారం నోటిఫికేషన్ విడులైంది. ఇక ఎన్నికల సమరం మరింత ఊపందుకోనున్నది. ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. తొలిరోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఆలేరులో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యతో పాటు యుగతులసి పార్టీ అభ్యర్థి కె.మణిపాల్ రెడ్డి నామినేషన్లు వేశారు. నామినేషన్ల నోటిఫికేషన్ విడుదల కావడంతో జిల్లాలో ఎన్నికల సందడి నెలకొన్నది. ఎక్కడ చూసినా రాజకీయ పార్టీల నేతలే కనిపించారు. ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 13వ తేదీ వరకు నామినేషన్లను పరిశీలించనున్నారు. 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా మిగతా 3లో...



యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరులో ఎన్నికల ప్రచారంలో మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

# మరోసారి అవకాశం ఇవ్వండి మీ సేవకునిగా పనిచేస్తా

- బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి.. ప్రజలే నా బలం, బలగం
- రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్

IVలో..

# బీఆర్ఎస్‌కే ప్రజా మద్దతు

## సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

2లో..

**అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే ప్రజా మద్దతు లభిస్తున్నదని,** వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం ఖాయమని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరి గుట్ట మండలంలోని మైలారి గూడెం, వంగపల్లి, రామాజీపేట, చిన్నకందుకూరు, పెద్దకందుకూరు, తాళ్లగూడెం, బాహుపేట, అహ్మద్‌నగర్, మహబూబ్ పేట, మర్రిగూడెం, చొల్లేరు గ్రామాల్లో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. మహిళలు బొట్టుపెట్టి, మంగళ హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మోసపోతామని, సంక్షేమ పథకాలన్నీ పోతాయని ఈ సందర్భంగా ప్రజలకు సునీత వివరించారు.

*– యాదగిరిగుట్ట, నవంబర్ 3*

- కాంగ్రెస్ అంటేనే మోసపూరిత పార్టీ
- ఆ పార్టీకి ఓటేస్తే రైతుబంధు, 24 గంటల కరెంట్ ఉండదు
- బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- యాదగిరిగుట్ట మండలంలో ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు



కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ మజర్ పాషాకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

# కాంగ్రెస్‌కు భారీ షాక్

- బీఆర్ఎస్‌లో చేరిన ఆ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడితోపాటు నాయకులు, కార్యకర్తలు
- సీఎం కేసీఆర్ పాలనకు మరోసారి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం : ఎమ్మెల్యే పైళ్ల

కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతున్నది. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ మజర్ పాషాతోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకొన్నారు. అలాగే అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల మాజీ అధ్యక్షుడితోపాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.

*– భువనగిరి కలెక్టరేట్/భువనగిరి అర్బన్, నవంబర్ 3*

వివరాలు 3 లో..